తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

ఖమ్మం - నల్లగొండ

భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాద్రాద్రి భువనగిరి

శనివారం 07 ఫిబ్రవరి 2026

పేజీలు : 8

## హాలియా, నందికొండ మున్సిపాలిటీలో
# కాంగ్రెస్ విజయం ఖాయం

- చింతల చంద్రా రెడ్డి ఎక్కడ పోటీ చేసినా సంచలనం
- నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి



**హాలియా, ఫిబ్రవరి 6 జనంసాక్షి:**
నందికొండ, హాలియా మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమని నాగార్జునసాగర్ శాసనసభ్యుడు కుందూరు జైవీర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం హాలియా పట్టణంలోని ఆరో, ఏడో వార్డుల్లో ఆయన విస్తృతంగా పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ? శాసనసభ, పార్లమెంట్, గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఘన విజయాన్ని అందించి ఆశీర్వదించారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల సంక్షేమమే లక్ష్యంగా అనేక పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ఆరో వార్డులో పేరూరు మేజర్ కాలువ ఇరువైపులా సీసీ రోడ్డు నిర్మాణం పరిసర ప్రాంతాల్లో డ్రైనేజీ సమస్యలు, సీసీ రోడ్ల నిర్మాణం గురించి ఆ వార్డు అభ్యర్థి బొంగరాలు యేసు రాజు దృష్టికి తీసుకురాగానే, ఎన్నికలు పూర్తయిన వెంటనే మొదటిగా అక్కడ సీసీ రోడ్లు ఏర్పాటు చేస్తామని, డ్రైనేజీ కోసం ప్రత్యేక కాలువ నిర్మిస్తామని హామీ ఇచ్చారని..ఏడో వార్డులో చింతల్ చంద్ర రెడ్డి పోటీ చేయడం రాష్ట్ర రాజకీయాల్లోనే మాదిరిగానేసంచలనంగా మారిందని అన్నారు. చంద్ర రెడ్డి పోటీ చేసిన ప్రతి వార్డులో విజయం ఆయన వైపే ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని తెలిపారు. పేదలకు రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్, ఐదు వందల రూపాయలకే వంట గ్యాస్ సిలిండర్ వంటి పథకాలు అమలవుతున్నాయని చెప్పారు. త్వరలోనే పెన్షన్లను నాలుగు వేల రూపాయలకు, వికలాంగులకు ఆరు వేల రూపాయలకు పెంచుతామని వెల్లడించారు. హాలియా మున్సిపాలిటీకి పదిహేను కోట్ల రూపాయల నిధులు మంజూరయ్యాయని, ఎన్నికలు ముగిసిన వెంటనే అభివృద్ధి పనులు వేగవంతం చేస్తామని తెలిపారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడే మున్సిపాలిటీలో ఆరు స్థానాలు గెలిచామని గుర్తుచేశారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ అధ్యక్షుడు తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకురాలు చింతల దీప్తి, రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షులు చిట్టిపోలు యాదగిరి. అనుముల మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వీరమళ్ళ కృష్ణయ్ నల్లగొండ జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు చీద ళ్ళ లింగయ్య సాయిబాబా గుడి చైర్మన్ తెలపోలు శేఖర్ ఆలియా పట్టణ ఆర్యవైశ్యంగం అధ్యక్షులు మంచుకొండ ప్రభాకర్ చిత్తలూరి పవన్ కొత్త మాస శ్రీను బచ్చు వెంకన్న ఊర వేణు యాద ఈదయ్య కొండూరు వెంకటేశ్వర్లు కొండూరు గణేష్ ఆర్యవైశ్య సోదరులు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ అంటే అభివృద్ధి
# ప్రశాంత వాతావరణం

### మాజీ మంత్రి ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
బీఆర్ఎస్ పార్టీ అంటే అభివృద్ధి, ప్రశాంత వాతావరణం అని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. శుక్రవారం సూర్యాపేట పట్టణంలోని పలు వార్డుల్లో నిర్వహించిన ప్రచారంలో పాల్గొన్న ఆయనకు పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. ఈ సందర్భంగా ఆయన సమక్షంలో ఆయా వార్డుల్లో వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అనంతరం మాజీ మంత్రి జగదీష్ రెడ్డి మాట్లాడుతూ పదేండ్ల పాలనలో అభివృద్ధి, ప్రశాంతతకు కేరాఫ్ గా బీఆర్ఎస్ పార్టీ నిలిచిందన్నారు. కేసీఆర్ హయాంలో చేసిన అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

## కాంగ్రెస్ ప్రజా పాలనలో యూరియా దొరక్క రైతుల ఇక్కట్లు

వార్తా లోపలి పేజీలో

## ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్ విజేతలకు బహుమతులు అందజేత

వార్తా లోపలి పేజీలో

## ఆర్యవైశ్య సంఘం పట్టణాధ్యక్షుడు పాల్వాయి కృష్ణమూర్తి బిఆర్ఎస్ లో చేరిక..

గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీమంత్రి జగదీష్ రెడ్డి..

వార్తా లోపలి పేజీలో

## నేరేడుచర్ల మున్సిపాలిటీలో
# పోలీస్ కవత్

**నేరేడుచర్ల( జనంసాక్షి )**
నేరేడుచర్ల 2 వ సాధారణ మున్సిపల్ ఎన్నికల్లో నేపథ్యంలో శుక్రవారం హుజూర్ నగర్ సీఐ చరమందరాజు రాజు ఆధ్వర్యంలో నేరేడుచర్ల పుర విధుల్లో పోలీస్ కవత్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ భయభ్రాంతులకు లోనుకాకుండా స్వచ్ఛందంగా స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ రవీందర్, పాలక వీడు ఎస్ఐ కోటేష్, గరేడేపల్లి ఎస్ఐ నరేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# బేస్ మెంట్ నిర్మించి వదిలేశారు..



- గత ప్రభుత్వ హయాంలో ప్రారంభించిన ఇల్లందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ
- 4 సంవత్సరాల నుండి నిలిచిన రుక్కి తండా గ్రామపంచాయతీ భవన్
- అధికారులు కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో ప్రభుత్వ నిధులు 20 లక్షల నేలపాలు

**కామేపల్లి,ఫిబ్రవరి 6 (జనం సాక్షి):**
గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం హయాంలో నిధులు మంజూరై నాలుగేళ్లు అవుతున్న అప్పటి అధికారులు కొందరు ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం వల్ల రిక్కి తండా గ్రామపంచాయతీ భవన నిర్మాణం బేస్మెంట్ స్థాయిలోనే దర్శనమిస్తుంది. కానీ మండలంలోని కొమ్మినేపల్లి మేజర్ గ్రామపంచాయతీ నుండి మూడు గ్రామాలను వేరు చేసి రుక్కి తండ గ్రామపంచాయతీ గత ఆరు సంవత్సరాల క్రితం ఏర్పాటు చేశారు. ఈ గ్రామ పంచాయతీకి భవనం లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఇది గమనించిన అప్పటి ఎమ్మెల్యే హరిప్రియ ఈజీఎస్ నిధులు 2023 సంవత్సరంలో 20 లక్షలు కేటాయించి శంకుస్థాపన సైతం చేశారు. కానీ ఈ గ్రామపంచాయతీ నిర్మాణాన్ని చేపట్టిన కాంట్రాక్టర్ పునాదులు తీసి బేస్మెంట్ లెవల్ వరకు నిర్మాణం చేసి వదిలేసారు. దీంతో ఈ గ్రామ పంచాయతీ నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన నిధులు ఎటు పోయిందో తెలియక నేలపాలు అయినట్లు అయింది. ఈ మూడు గ్రామాల ప్రజలకు గ్రామపంచాయతీ భవనం లేకపోవడంతో గ్రామ ప్రజలు పలు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామపంచాయతీ భవన నిర్మాణాన్ని పూర్తిచేయాలని ఈ గ్రామానికి చెందిన ప్రజలు ఎన్నోసార్లు ప్రజా ప్రతినిధులకు అధికారులకు మొర పెట్టుకున్నారు. అయినా ఈ నిర్మాణం పూర్తి కాలేదు. రుక్కి తండా పాఠశాలలో చిన్న ఇరుకు గదిలో పంచాయతీ కార్యాలయం ఏర్పాటు చేయడంతో ఈ గ్రామాల ప్రజలు ఆ కార్యాలయానికి వందలాదిగా రాకపోకలు సాగిస్తూ ఉండడంతో ఈ పంచాయతీ చెందిన గ్రామసభ లు అక్కడే నిర్వహించడంతో మిగతా 2లో



## ఫిబ్రవరి 12 న జరిగే దేశవ్యాప్త సమ్మె జయప్రదాని కై బైక్ ర్యాలీ : సిఐటియు

**వలిగొండ మండలం ఫిబ్రవరి 06 ( జనం సాక్షి )**

కేంద్ర ప్రభుత్వం తీసుకోచ్చిన లేబర్ కోడ్ ల రద్దు చేయాలని, విద్యుత్ సవరణ చట్టం 2025, పివిజి రామ్ జి చట్టం, వితరణ సవరణ బిల్లు, ఎల్ఐసి లో 100% విదేశీ పెట్టుబడులు అనుమతించడం లాంటి ప్రమాదకర మైన నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు, వ్యవసాయ కార్మికులు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తుర్కపల్లి సురేందర్ పిలుపునిచ్చారు. శుక్రవారం సమ్మె జయప్రదం కై వలిగొండ పట్టణ కేంద్రంలో సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సురేందర్ మాట్లాడుతూ ... కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మూడవసారి అధికారులకు వచ్చిన తర్వాతదేశం లో కార్మిక సంఘాలు,కార్మిక చట్టాలు లేని దేశంగా మార్చాలని కార్మికుల్ని నిరాయుధులను చేసి పెట్టుబడిదారులు,పారిశ్రామివేతలకు కార్పొరేట్లకు కార్మికుల శ్రమను, దేశ సంపదను బంగారు పళ్లెంలో పెట్టి బహుమానం ఇచ్చేందుకు సిద్ధమయింది అందులో భాగంగానే మిరోచితంగా పోరాడి ప్రాణ త్యాగాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ ల ను తీసుకురావడం జరిగింది. ఈ కోడ్ లు అమలు ప్రారంభిస్తే దేశంలోని 40 కోట్ల సంఘటిత అ సంఘటిత కార్మికుల వారి కుటుంబాలు బ్రతుకులు చితికిపోయేపరిస్థితి తీసుకువచ్చింది. అంతేకాకుండా 2025 శీతాకాల పార్లమెంటు సమావేశాలు ముగిసిన సమయంలో హడావుడిగా మోడీ ప్రభుత్వం గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి విబిజి రాంచి స్కీమ్ ను తెచ్చి రాష్ట్రాలపై ఆర్థిక భారం మోపింది. దాంతోపాటు విద్యుత్ సవర్ణ బిల్లును తీసుకువచ్చింది ఇన్సూరెన్స్ రంగంలో 100% విదేశీ పెట్టుబడులకు అనుమతి లాంటి చట్టాలను తీసుకువచ్చింది దీనివల్ల రైతులు వ్యవసాయ కార్మికులు పూర్తిగా నష్టపోయే పరిస్థితి ఏర్పడుతుంది ఈ వినాశకరణమైన చట్టాలను బిల్లును రద్దు చేయాలని ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు వ్యవసాయ కార్మికులు రైతులు పేదలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేంద్ర ప్రభుత్వం మెడలు వంచే విధంగా జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భవనిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాధారపు మల్లేశ, అమాలి కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జర్నీ జంగయ్య గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు కొండ నరసింహ, పోలెపాక శంకర్ గాడి పెల్లి నరసింహ భూష స్వామి వెంకటేశం చెరుకు అంజయ్య భీమయ్య రాములు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాల భవన నిర్మాణంకు శంకుస్థాపన చేసిన సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్

**నూతనకల్ ఫిబ్రవరి 6( జనం సాక్షి)**

మండల కేంద్రంలో మహిళా సంఘాలు సమావేశం ఏర్పాటు చేసుకోవడానికి ఉపాధి హామీ పథక నిధుల ద్వారా భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సర్పంచ్ మహేశ్వర మల్లికార్జున్ శుక్రవారం ఆయన మాట్లాడుతూ మహిళలు పెద్ద మొత్తంలో సంఘాలుగా ఏర్పడాలని అన్నారు వారు స్వశక్తితో ఎదగదానికి ఈ భవనం చాలా ఉపయోగపడుతుందని, మహిళలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఏపిఎం వెంకట్ రెడ్డి, ఉప సర్పంచ్ నాగం సరిత సుధీర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రాగి చలమయ్య,వార్డు మెంబర్లు, వి బి కే లు భాగ్యలక్ష్మి, సునీత, అనిల్,మహిళలు తదితరులు పాల్గొన్నారు



## ఫిబ్రవరి 12వ తారీఖున జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి:రొండి శ్రీనివాస్

**మాడుగులపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 6 (జనంసాక్షి):**

దేశవ్యాప్తంగా బిజెపి ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 12 వ తారీఖున కార్మిక వర్గం కర్షకులు ఏకతాటి మీదికొచ్చి దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను నిర్వహిస్తూ ఉన్నారు . దానిలో భాగంగా శుక్రవారం నల్గొండ జిల్లా మాడుగుల పల్లి మండలం పాములపాడు గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఆశా వర్కర్స్ యూనియన్ సమక్షంలో డాక్టర్ కి సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు శ్రీనివాస్ మాట్లాడుతూ గత పాలకుల నుండి ఎన్నో పోరాటాల ద్వారా కార్మిక హక్కుల కోసం 29 చట్టాలను సాధించుకోవడం జరిగింది అట్టి చట్టాలను రద్దు చేస్తూ ఇవాళ బీజేపీ ప్రభుత్వం కార్మికులను మోసం చేస్తూ వారి పొట్టగూడుతూ నాలుగు లేబర్ కోర్లను తీసుకురావడం జరుగుతుంది ఈ లేబర్ కోట్లు వల్ల కార్మికులకు సంఘం పెట్టుకునే హక్కు కోల్పోతారు పనిచేసిన దగ్గర వేదనములుగే హక్కు కోల్పోతారు పని గంటల విధానం మారుతున్నది కాబట్టి కార్మికులు ఇప్పటికీ శాశ్వతంగా ఉద్యోగాలు ఇవ్వలేదు అని చెప్పని ఆశలు ఒకవైపు పోరాటాలు కొనసాగిస్తూ ఉంటే వచ్చిన ప్రభుత్వం వారిని ఎట్లా తీసేయాలి అని ఆలోచనలతోటి చట్టాల పట్ల దుర్మార్గపు ఆలోచన చేస్తూ వీరిని తొలగించే ప్రయత్నంలో ఉన్నటువంటి పరిస్థితి కనిపిస్తూ ఉన్నది కాబట్టి కేంద్ర గవర్నమెంట్ తీసుకు వచ్చిన లేబర్ నాలుగు లేబర్ కోర్టులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు సరిత కార్యదర్శి సునీత సంధ్యారాణి గోవర్ధన అమీనా కోటమ్మ మనెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట మున్సిపాలిటీ అభివృద్దే లక్ష్యం

### మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వరరావు



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**

సూర్యాపేట మున్సిపాలిటీ అభివృద్దే తమ లక్ష్యమని మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వరరావు అన్నారు.శుక్రవారం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పలు వార్డులలో పర్యటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యాపేట పట్టణం అభివృద్ధి చెందాలంటే డబుల్ ఇంజిన్ సర్కార్ రావాలన్నారు.బీజేపీ మున్సిపల్ చైర్ పర్సన్ గా గెలిస్తే కేంద్రం నుండి భారీగా నిధులు వస్తాయని తెలిపారు.పీఎం నరేంద్ర మోడీని సూర్యాపేటకు ఆహ్వానించి, ఇక్కడ భారీ పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు.సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందేలా చూస్తామని తెలిపారు.

## మున్సిపల్ ఎన్నికల్లో సరైన అభ్యర్థులనే ఎన్నుకోవాలి




**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 6 (జనం సాక్షి):**

త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో ఓటర్లు డబ్బు, మద్యం, అసాధ్య హామీలకు లోనుకాకుండా సరైన అభ్యర్థులను ఎన్నుకోవాలని సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ పట్టణ కార్యదర్శి పగడాల శివ విజ్ఞప్తి చేశారు. భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో అయన మాట్లాడుతూ ప్రజల కోసం పని చేసే నిజాయితీగల, అవినీతి రహిత అభ్యర్థులకే మద్దతు ఇవ్వాలని కోరారు.




## బేస్ మెంట్ నిర్మించి వదిలేశారు..

స్కూల్లో ఉన్న విద్యార్థులకు టీచర్లు చెప్పే పాఠాలు అర్థం కాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడే కూడా అంగన్వాడి కేంద్రం కూడా కొనసాగుతుంది ఈ గ్రామానికి కొత్తగా ఎన్నికైన సర్పంచ్, పాలక మండలి సభ్యులు గ్రామపంచాయతీ కార్యదర్శి సిబ్బంది ఎక్కడ ఉండి విధులు నిర్వహించాలో అర్థం కాని అయోమయ పరిస్థితి దాపురించింది. తమకు తక్షణమే గ్రామపంచాయతీ నిర్మాణం పూర్తి చేయాలని లేకుంటే అధికారుల కార్యాలయాల ముందు నిరసనలకు దిగాల్సి వస్తుందని ఈ మూడు గ్రామాల ప్రజలు ముక్తకంఠంతో విజ్ఞప్తి చేస్తున్నారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ తీసుకొని గ్రామపంచాయతీ భవనాన్ని నిర్మించేందుకు ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్యకును ఆదేశించాలని వారు కోరారు లేనియెడల రాస్తారోకో ధర్నాలు ఉద్యమిస్తామని గ్రామ ప్రజలు ప్రభుత్వాన్ని కోరారు.

## ఎంబీ కెనాల్ లో గుర్తు తెలియని మృతదేహం లభ్యం

హుజూర్ నగర్ ఫిబ్రవరి 6 (జనం సాక్షి):



పట్టణ పరిధిలోని ఎంబీ కెనాల్ లో సుమారు 60 సంవత్సరాల వృద్ధుడు మృదేహం లభ్యంమైందని పట్టణ ఎస్ఐ బండి మోహన్ బాబు తెలిపారు. అతను చామనఛాయ రంగు, నేవీ బ్లూ ప్యాంటు, షర్టు ధరించి ఉన్న వ్యక్తి హుజూర్ నగర్ పరిధిలోని మేళ్లచెరువు బైపాస్ రోడ్ లో గల కాలువలో కొట్టుకొని వచ్చినట్టు ఆయన తెలిపారు. మృతదేహాన్ని పట్టణ ఏరియా ఆసుపత్రిలో భద్రపరిచినట్లు ఆయన తెలియజేశారు.

## ఇసుక లారీలపై కేసు నమోదు

నూతనకల్ ఫిబ్రవరి 6( జనంసాక్షి)



భద్రాచలం నుండి హైదరాబాదుకు లారీలలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న రెండు ఇసుక లారీలను మండల పరిధిలోని ఎర్రపహాడ్ ఎక్స్ రోడ్డు వద్ద వాహనాల తనిఖీలో భాగంగా శుక్రవారం తనిఖీ చేయగా పట్టుకొని లారీలను సీజ్ చేయడం జరిగిందని ఎస్సై నాగరాజు అన్నారు దీనికి బాధ్యులైన బొబ్బల లింగస్వామి, బచ్చనబోయిన యాదయ్య, మర్రి మహేష్, వెంకట్రావు అను వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై అన్నారు.

## ఎన్నికల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ అవకాశం

**చండూరు ఫిబ్రవరి 6 (జనంసాక్షి)**



చండూరు మున్సిపల్ ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని కల్పించినట్లు మున్సిపల్ కమిషనర్ మల్లేశం తెలిపారు. అర్హులైన ఉద్యోగులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.ఈ నెల 7 మరియు 8వ తేదీల్లో.సమయం: ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు స్థానిక పంచాయతీ రాజ్ గెస్ట్ హౌస్‌లో ప్రత్యేకంగా ఫెసిలిటేషన్ సెంటర్' ఏర్పాటు చేశారు. ఓటు వేయాలనుకునే ఉద్యోగులు ఫారం-12ను పూరించి, దానికి జిరాక్స్ కాపీలను ఓటర్ కార్డు ,డ్యూటీ కార్డు జతచేయాలి.



# చండూరు 9వ వార్డులో 'కమలం'జోరు..




**○గంజి దుర్గ వెంకటేశంకు బ్రహ్మరథం ○ఎంత ఎదిగినా.. ఒదిగి ఉండే తత్వం ○ఆపదలో ఉన్నవారిని ఆదుకునే గుణం**

**చండూరు ఫిబ్రవరి 6 (జనంసాక్షి)**
చండూరు మున్సిపాలిటీ ఎన్నికల సమరంలో 9వ వార్డు భారతీయ జనతా పార్టీ (బి.జె.పి) అడ్డాగా మారుతోంది. 9వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా బరిలో దిగిన గంజి దుర్గ వెంకటేశం ప్రచారానికి ప్రజల నుండి అనూహ్య స్పందన లభిస్తోంది. అడుగడుగునా వార్డు ప్రజలు ఆయనకు నీరాజనాలు పడుతుండటంతో.. ఇక్కడ కమలం జెండా ఎగరడం ఖాయమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.
ఎన్నికల ప్రచారంలో భాగంగా గంజి దుర్గ వెంకటేశం ఇంటింటికి తిరుగుతూ.. ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. ఆయన ఎక్కడికి వెళ్ళినా మహిళలు, వృద్ధులు, యువత ఆయన్ను తమ సొంత మనిషిలా ఆదరిస్తున్నారు. ఆయన చేస్తున్న ప్రచారానికి వస్తున్న జన ప్రభంజనం చూస్తుంటే, ఈసారి ప్రత్యర్థులకు అందనంత భారీ మెజారిటీతో విజయం సాధించడం తథ్యమని స్పష్టమవుతోంది.సామాన్యుడి నుండి అసామాన్య నాయకుడిగా గంజి దుర్గ వెంకటేశం ప్రస్థానం నేటి యువతకు ఆదర్శప్రాయం. ఒక సామాన్య వ్యక్తిగా వ్యాపారాన్ని ప్రారంభించి, కేవలం తన కష్టాన్నే పెట్టుబడిగా పెట్టి జీవితంలో అంచెలంచెలుగా ఎదిగారు. ఎంత ఎదిగినా ఒదిగి ఉండే తత్వం ఆయన సొంతం. ఆపదలో ఉన్నవారిని ఆదుకునే గుణం, నలుగురిలో మంచి పేరున్న వ్యక్తిగా ఆయనకున్న గుర్తింపు ఈ ఎన్నికల్లో ఆయన్ను విజయ తీరాలకు చేర్చుతోంది.

**మా కష్టసుఖాలు తెలిసిన ప్రజల మనిషి..**
వార్డు ప్రజలు మాట్లాడుతూ.. "మా కష్టసుఖాలు తెలిసిన నాయకుడు వెంకటేశం అన్న. ఆయన ఎప్పుడూ ప్రజల మధ్యే ఉంటారు. ఈసారి చందూరు మున్సిపాలిటీలో ఆయన గెలుపుని ఎవరూ ఆపలేరు" అని ముక్తకంఠంతో చెబుతున్నారు. మొత్తానికి, చందూరు 9వ వార్డులో గంజి దుర్గ వెంకటేశం పెరుగుతున్న మద్దతు చూస్తుంటే.. భారీ మెజారిటీ దిశగా ఆయన దూసుకెళ్తున్నట్లు స్పష్టంగా కనిపిస్తోంది.

## ఆర్యవైశ్య సంఘం పట్టణాధ్యక్షుడు పాల్వాయి కృష్ణమూర్తి బిఆర్ఎస్ లో చేరిక..

**గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీమంత్రి జగదీష్ రెడ్డి..**

**నేరేడుచర్ల (జనంసాక్షి) :**
మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న వేల కాంగ్రెస్ పార్టీకి షాక్ ఎదురైంది. హుజుర్నగర్ నియోజకవర్గం నేరేడుచర్ల మండల కేంద్రానికి చెందిన ఆర్యవైశ్య సంఘం పట్టణధ్యక్షుడు, పాలువాయి కృష్ణమూర్తి బిఆర్ఎస్ లో చేరారు. ఈ సందర్బంగా జిల్లా కేంద్రంలోని బిఆర్ ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో శు క్రవారం.హుజూర్నగర్ బిఆర్ఎస్ పార్టీ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి ఆధ్వర్యంలో, ఆయనకు మాజీమంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల మండల పార్టీ అధ్యక్షుడు అరిబండి సురేష్, డీసీసీబీ మాజీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ జయ బాబు, మాజీ మార్కెట్ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు గురువయ్య తదితరులు పాల్గొన్నారు.






## 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**ఇఫ్టు జిల్లా సహాయ కార్యదర్శి వి నర్సింహ రావు**

**కోదాడ, ఫిబ్రవరి 6 (జనంసాక్షి):**
ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని జిల్లా ఇఫ్టు సహాయ కార్యదర్శి వి నరసింహారావు పిలుపునిచ్చారు. శ్రమ శక్తి నీతి పేరుతో దేశ కార్మిక వర్గ శ్రమశక్తిని కారు చౌకగా పెట్టుబడుదారులకు, కార్పొరేట్లకు, మల్టీనేషన్ కంపెనీలు కొల్లగొట్టడానికి మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను రూపొందించారని ఇది కార్మిక వర్గానికి తీవ్ర వ్యతిరేకమైనవని ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి వి నర్సింహ రావు అన్నారు. స్థానిక లాల్ బంగ్లాలో సమ్మె పోస్టర్ ఆవిష్కరణ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వి నర్సింహ రావు పాల్గొని మాట్లాడుతు 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడులుగా కుదించి కార్మిక హక్కులను హరించే విధంగా మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని అన్నారు. బిజెపి ప్రభుత్వానికి లేబర్ కోడ్ లు తప్ప కార్మిక చట్టాలు ఇష్టం ఉండదని అన్నారు. లేబర్ కోడ్ లలో రాసిన ప్రకటిత అంశాలు ఎలా ఉన్నా సారాంశంలో ఒక వర్గానికి మరో వర్గం కట్టుబడి ఉండాలని బిజెపి కోరుకుంటుందని ఇవే అంశాలు దీనిలో పొందుపరిచారని అన్నారు. కోడ్ ల వలన కార్మికుల బతుకులు ఉజ్వలంగా ఉంటున్నాయని, ఆత్మ నిర్భర్ లో భాగంగా కొత్త హక్కులు కల్పిస్తున్నామని చెప్పడం పచ్చి బూటకమని, చట్టాల స్థానంలో కోడ్ లు తేవడం అంటే కార్మికుల చేతులకు సంకెళ్లు వేయడమేనని అన్నారు. కార్మిక సంఘాలు ఏర్పాటు చేసుకోవడం యాజమాన్యాలతో బేర సారలు చేసుకోవడం, సమ్మె చేసుకునే హక్కు, పని గంటలు పెంచి కార్మిక వర్గంపై భారం మోపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 15 వేలు వేతనం పొందే కార్మికులు, కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో పనిచేసే కార్మికులు కార్మికులుగా గుర్తించబడని అన్యాయం అన్నారు. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, స్కీమ్ వర్కర్ల ను ఉద్యోగులుగా ట్రీట్ చేస్తూ కార్మిక చట్టాలు వీరికి వర్తించకుండా దూరం చేయనున్నారని విమర్శించారు. కార్మికులు ఎన్నో ఏళ్ల నుండి పోరాటం చేసి సాధించుకున్న హక్కులను ,చట్టాలను కాలరాస్తున్నారని లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అరుణోదయ జిల్లా అధ్యక్షులు ఉదయగిరి, ఐ ఎఫ్ టీ యూ నాయకులు, కార్మికులు పారేల్లి నాగయ్య, డి రవి, సత్యనారాయణ రెడ్డి, విజయ్, వీరబాబు, రవి తేజ, ఖాసీం నర్సింహ రావు, త్రినేష్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.



## మరోసారి మోసపోకండి

**నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్**

జనం సాక్షి హాలియా. ఫిబ్రవరి 6
మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మరోసారి ఓటు వేసి మోసపోవద్దని సాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. శు క్రవారం నాడు పలు వార్డులో ప్రజలతో మమేకమై పర్యటిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆర్ గ్యారంటీలు అని ఎన్నికలలో గెలిచిన తర్వాత ఏ ఒక్కటి అమలు చేయలేదని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకుల ప్రచారానికి వస్తే ఎందుకు 4000 కల్యాణ లక్ష్మ తులం బంగారం మహిళలకు 2500 ఎందుకు అమలు చేయలేదని నిలదీయాలని పేర్కొన్నారు మున్సిపాలిటీ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందలేదని ఈ రెండు సంవత్సరాల్లో కాంగ్రెస్ పార్టీ చేసింది ఏమీ లేదని తెలిపారు రైతుబంధు సంక్రాంతికిస్తాం రేపు మాపల కాలయాపన చేస్తూ మున్సిపాలిటీ ఎన్నికల తర్వాత రైతుబంధు వేస్తామని చెప్పటం ఈ దూరంగా ఉందని అన్నారు 6 వార్డులో కార్యకర్తలతో ఇన్చార్జిలతో స నాయక సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు మున్సిపాలిటీలో టిఆర్ఎస్ పార్టీ విజయం ఖాయమన్నారు.

## కాంగ్రెస్ ప్రజా పాలనలో యూరియా దొరక్క రైతుల ఇక్కట్లు

**చిలుకూరు,ఫిబ్రవరి 06 (జనంసాక్షి):**
మండల కేంద్రములోని పిఏసిఎస్ ముందు రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన ఫెర్టిలైజర్ యాప్ ను రద్దు చేయాలని రైతులు సొసైటీకి తాళం వేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ పెద్ద సెల్ (టచ్ సెల్) ఉన్న రైతులే యాప్ ద్వారా యూరియా ఆన్లైన్ చేసుకుంటున్నారని కీ ప్యాడ్ సెల్ ఫోన్లు ఉన్న రైతుల పరిస్థితి ఏంటి అని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఆన్లైన్ యాప్ రద్దు చేయాలని రైతులు డిమాండ్ చేశారు. యాప్ రద్దు చేయకపోతే యూరియా అందక రైతులకు గత్యంతరం లేక పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకునే పరిస్థితి వస్తుందని తమ గోడును వెళ్లబోసుకున్నారు. ఈ విషయంపై జనంసాక్షి పిఏసిఎస్ సెక్రటరీ చిలువేరు లక్ష్మీనారాయణను సంప్రదించగా ప్రభుత్వ సూచనల ప్రకారం జిల్లా వ్యాప్తంగా రైతులు యాప్ లో యూరియా బుక్ చేసుకుంటే జిల్లాలోని ఏ ప్రాంతంలోనైన వారికి యూరియా అందుబాటులోకి వస్తుందని అన్నారు.



